

# ఆదివారాల కాలక్షేపం

"కృష్ణోదయం"

ఫోన్ గణగణ మోగడంతో డైనింగ్ హాల్లోంచి పర్సనల్ రూములోకెళ్ళి కంగారుగా రిసీవరెత్తి, "హలో...ఎవరు, సుబ్బరాజా..." అంటూ మూతి తుడుచుకున్నాడు, అప్పుడే టిఫిన్ ముగించుకొచ్చిన కాళిదాసు. ధీమాగా సోఫాలో కాళ్ళు నిగడదన్ని కూర్చున్న కాళిదాసు కొంచెం ముందుకి వంగి ఆసక్తిగా "ఆఁ! కొత్త పిట్టని బేరం చేశావా ఈ రాత్రికే రంగంలోకి దింపుతానంటావా. ఎలాగయ్యా? . యింటినిండా బంధువులొచ్చి కూర్చున్నారు. ఈ రోజు మా అమ్మాయి... అదే మా పెద్దమ్మాయి..." అంటూ ఆగిపోయాడు అధికారుల జాబితాలోకి పదేళ్ళ క్రితమే ఎక్కిపోయిన కాళిదాసు.

అవతలి పక్కనుంచి సుబ్బారాజు (అంటే కాళిదాసు మిల్లులో యిరవై పైసల భాగస్వామి) ,'ఆఁ! మీ అమ్మాయి...ఏం జరిగింది. ఎలా చెప్పాలో తెలియటంలేదంటావా! అప్పుడప్పుడే యిలాటి విషయాలు మనకెలా తెలుస్తాయ్. అయినా తెలుసుకుండే కోరిక, తీరిక మనకెక్కడివి. వారంలో ఆరురోజులు వ్యాపార వ్యవహారాలు. ఇక మిగిలిందో ఆదివారం. యింటి వ్యవహారాలతో గడిపేస్తే అది సోదివారం అవుతుంది. అందుకే మనకి ఊళ్ళో జూదగృహాలు (అంటే క్లబ్బులు), బార్స్, యింకాపోతే ఊళ్ళోకి కొత్తగా దిగిన పిట్టల పూర్వాపరాలు తెలిసినంతగా ఇలాటి విషయాలు తెలియవు. సరే ఎలాగో ఎడ్జస్టు ఈ రాత్రికి తప్పకుండా వచ్చెయ్" అంటూ లైన్ డిస్కనెక్ట్ చేసి మరో నెంబర్ డయల్ చేశాడు, నాలుగైదు వ్యాపారాల్లో తలదూర్చి- తలలు మార్చి పాతికలక్షల కధిపతియైన సుబ్బరాజు. సగానికి పైగా ఆస్తి పిట్టల బ్రోకరేజ్ మీద సంపాదించాడని మార్కెట్లో వినికిడి. వరుసగా మిగిలిన భాగస్వాములందరికి రాత్రికి తను ఏర్పాటుచేయబోతున్న భోగంలో భాగస్వాములు కండని ఫోన్‌ద్వారా ఆహ్వానాలు పంపాడు.

రాత్రి ఎనిమిదయ్యేసరికి ఊరికి దూరంగా కట్టించుకున్న గెస్ట్‌హౌసులో అందరూ సమావేశమయ్యారు. సెంట్ల వాసనలతో హాలంతా గుమగుమలాడిపోతోంది. గ్లాస్కో లాల్చీ, పంచె ధరించిన కాళిదాసు విలాసంగా సోఫాల్లో కూర్చున్నాడు. అతను కూర్చున్నాకే మిగిలిన వారందరు ఆసీనులయ్యారు. ఎందుకంటే అందరిలోకి దండిగా డబ్బు పరపతి వున్నవాడు, అదీగాక మిల్లులో నలభై పైసల భాగస్వామి కాళిదాసు. మిగిలిన ముగ్గురు సుబ్బరాజు, లింగయ్య, పరంధామయ్య యిరవై పైసల భాగస్వాములు.

అయినా నీకన్నా నేనుఏమి తీసిపోలేదన్నట్లు దర్పం చూపుతున్నాడు సుబ్బరాజు. వైట్ టెరికాటన్ చొక్కాలోనుంచి.... మెళ్ళో వేసుకున్న ఆరు తులాల బంగారు పులిగోరు పళ్ళసందున యిరికించుకుంటూ. వేళ్ళకున్న ఆరు బంగారు ఉంగరాలు శౌరిన్నర మందంతో ఆకర్షణగా చేయించుకున్నాడు. అతని తాపత్రయం తను కాళిదాసుకన్నా గొప్పవాణ్ణని నిరూపించుకోవాలి పలుకుబడి సంపాదించుకోవాలి. అందుకే వారం,వారం యిలా పార్టీ పేరుతో కొత్త కొత్త పిట్టల్ని, మత్తెక్కించే మందుల్ని- విందుల్ని (కంపెనీఖర్చే)ఏర్పాటు చేస్తాడు. అయినా లింగయ్య, పరంధామయ్య కాళిదాసు మాటకే విలువిస్తారు.

కాళిదాసు ఎంత నిరాడంబరంగా వుంటాడో అంతకంటే ఎంతో మితంగా మాట్లాడతాడు. అందుకే ఆయనంటే అందరికీ గౌరవం. స్వతహాగా కాళిదాసు చాలా మంచివాడు. కాని వ్యాపారంలో కలిసి వచ్చి పరపతి పెరిగాక కొంచెం ముందుకి బుల్లెట్‌లా దూసుకుపోయాడు. మాటల్లో నిదానం, బాధ్యత విషయంలో పట్టుదల ఆయన్ని ఈ

స్థితికి తీసుకొచ్చింది. వ్యవహారంలో చాలా ఖచ్చితంగా వుంటాడు. అందుకే ఏ మాత్రం ఖచ్చితంలేని సుబ్బరాజుకి కాళిదాసంటే అప్పుడప్పుడు కోపం వస్తుంటుంది. అయినా పాపం ఏమిచేయలేడు. మిగిలిన యిద్దరు కాళిదాసునే సమర్థిస్తారు.

ఇక మూడోవాడు లింగయ్య – పొద్దున లేస్తూనే శివార్చన చేయందే ఏ పని చేయడు. ఆఖరికి గుక్కెడు మందు కూడా ముట్టుకోడు. అదికూడా శివార్పణం అన్న తరువాతె గుటక వడేది. సదాశివుడు హాలాహలాన్ని గొంతున భరించినట్లు, లింగయ్య ఎంత పాసాన్నైన శివస్మరణతో భరిస్తాడు. పైకి ఛాందసుడిలా కనుపిస్తాడు. కాని బహు రసికుడు. రోజుకో కొత్త పిట్టని ముట్టందే నిద్దరైన పట్టదు. పాపం పార్వతి (భార్య)కి రోజా పస్తే. భర్త తలపుకి తట్టిన రోజున పండుగ. అందుకే ఆమె రహస్యంగా డ్రైవరు శివయ్యలో లింగయ్యని చూసుకుంది. చిన్నగా డ్రైవరు శివయ్య ఓ బండికి ఓనరైనాడు. ఓ అర్ధరాత్రి శివయ్య పార్వతిని రెండులక్షల నగదు–ఓ లక్ష నగలతోసహా లేవదీసుకుపోయి లింగయ్య చెఱ విడిపించాడు. భార్య విషయం ఎవరైన కదిపితే లింగయ్యకి గుండె ఆగినంత పనై ఆ శివయ్య కనుపిస్తాడు.

నాలుగోవాడు పరంధామయ్య – దేశాభిమానం ఎక్కువ. అందుకే ఎంత పెద్దపార్టీ ఐనాసరే సీమ సరకు ముట్టుకోడు – తనకు ప్రత్యేకించి నాటు సరుకు తెప్పించుకుంటాడు. అందరూ అనుకోవటం మాత్రం "సీమ సరుకులో మాత్రం పసలేదు. అందుకే నాటు కొడ్తాడంటారు." ఎప్పుడూ ఖద్దరు గుడ్డలు మాత్రమే ధరించే పరంధామయ్య ఒక్క

## కాళీగ్లాసు కాళిదాసు

సెంటు విషయంలో మాత్రం సీమ కెగబడ్డాడు. ఎవరు విదేశాల కెళ్ళిన సెంటు మాత్రం మరిచిపోకుండా తెప్పించుకుంటాడు. తెల్ల ఖద్దరులో నల్లరంగు దాచుకున్నట్లు సెంటు వాసనలో కుళ్ళుకంపు దాచుకుంటాడు.

ఇవీ క్లుప్తంగా రౌండ్ టేబిల్ చుట్టూ కుషన్ సోఫాల్లో ఆసీనులైన నల్గురి మనుషుల సమాచారం. రౌండ్ టేబిల్ మీద ఎన్నో మత్తు పానీయాలు మా సంగతి చూడండో యంటున్నయ్. కాని సోడాలకోసం యిందాకనగా వెళ్ళిన కుర్రాడు యింతవరకు రాలేదు. ఓపిగ్గా కూర్చున్న కాళిదాసు వాచ్ చూసుకుని 'మేమంతా వచ్చాకా సోడాలకి పంపేది' అంటూ సుబ్బరాజు మీద మండిపడ్డాడు. సుబ్బరాజు అహం దెబ్బతిన్నది. ముఖం కందగడ్డగా మారింది. అయినా తమాయించుకున్నాడు. తప్పెవరిదైనా బాధ్యత తనదే.

అక్కడున్న వారెవరిలో కనుపించని స్వచ్ఛత కాళీగ్లాసుల్లో వుంది. గ్లాసులు స్వచ్ఛమైనవే. కాని కొంతసేపటికి అవి సెగలు కక్కుతయ్ – మత్తెక్కిస్తయ్. అక్కడి వారందరు ఒకప్పుడు కాళీగ్లాసులే. కాకపోతే యిప్పుడు ధనం మత్తులో కలుషితమైపోయారు.


సోడాలకోసం వెళ్ళిన కుర్రాడు చెమటలు కక్కుకుంటూ ఎయిర్ కండిషన్డ్ హాల్లోకి వచ్చాడు. వచ్చి రావటంతోనే 'యూ ఫూల్. మేమంతా వచ్చి కూర్చుంటే యిప్పుడా సోడాలు నువు తెచ్చేది' అంటూ చెంప చెళ్ళు మనిపించాడు సుబ్బరాజు. కాళిదాసు చెంప తడిమి చూసుకున్నాడు సుబ్బరాజు చెయి చేసుకున్నది కుర్రాడిమీదే అయినా, కసి తీర్చుకున్నది తనమీద. సుబ్బరాజు కుర్రాణ్ణి మాటల్తో నీచంగా అవమానిస్తున్నాడు. ఆ మాటల్లో విస్కీలోకూడా కనుపించని చేదు, మనసుని విరిచేసే శక్తి వుంది. కాని వాడికి మనసే లేదు ఒకప్పుడు వుంటే, అది వీళ్ళ మధ్య చచ్చిపోయింది.

సుబ్బరాజు అన్న పతిమాట కాళిదాసులో మౌనాన్ని పెంచింది. సుబ్బరాజు ఎవరిని ఉద్దేశించి అంటున్నది కాళిదాసుకు బాగా తెలుసు. ఆ విషయాన్ని పొడిగిస్తే తుఫాన్ ముంచుకువచ్చే ప్రమాదముంది. అందుకే కాళిదాసు సుబ్బరాజుని చూసి జాలిగా నవ్వుకున్నాడు. నిప్పులపై నీళ్ళు చల్లినట్లు డీలాపడి పోయాడు, అమాయకుడు సుబ్బరాజు. వీళ్ళిద్దరి మధ్య అంతరంగికంగా జరుగుతున్న యుద్ధం, పాపం మిగిలిన యిద్దరికి తెలియక ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

కందిపోయిన చెంపని ఓ చేత్తో అదుముకుంటూ బాటిల్ ఓపెన్ చేశాడు, బాయ్. బుస్సుని పొంగింది... వెంటనే దిగిపోయింది. ఆ పొంగు నిముషంతో తనలో పొంగే ఆవేశం అంతే. ఆ విషయం వాడికి బాగా తెలుసు. అందుకే మొదట అభిమానాన్ని, తరువాత మనసుని చంపుకున్నాడు – క్షణిక ఆవేశానికి అతీతుడైనాడు. ఇది గ్లాసులో కైపంది స్తున్న కుర్రాడి సమాచారం.

టేబిల్ మీదుంచిన చిప్స్, జీడిపప్పులు నంజుకుంటూ మాటల్లోపడి వరుసగా ఒకటి రెండు, మూడు, నాలుగు రౌండ్లు, కొట్టేశారు. ఆ తరువాత ఆపుర్రాపురంటూ డైనింగ్ హాలువైపు నడిచారు. పీకలవరకు తినేసి వచ్చి కూర్చున్నారు తేప్పకుంటూ. గుటకలు మింగుతూ ఓ మూల ముడుచుక్కూర్చున్న బాయ్ చేతులు కట్టుకు నిల్చున్నాడు, వినయంగా. సుబ్బరాజు చొక్కా జేబులోంచి వంద రూపాయలనోటు తీసి బల్లమీదకు విసిరి "సిగరెట్లు, కిళ్లీలు పట్రా. అర్జంట్..." అంటూ ఆర్డర్ వేశాడు. వీధిలో పారేసిన విస్తర్లను చూసిన కుక్కలా పరుగు తీశాడు, బాయ్.

ఆతరువాత అరగంటవరకు కబుర్లలో పడిపోయారందరు- బాయ్‌తెచ్చి యిచ్చిన కిళ్లీలు నముల్తూ, సిగరెట్లు ఊదేస్తూ.



**40 సం॥ అనుభవం**
**వరిబీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును**
వివరములకు: **రాజ్ అండ్ కో** రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట, బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీసుఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

*72 సం॥గా దేశ ఖ్యాతిగాంచిన*
**నారసింహలేహ్యము**
అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రు. 7–25 పోస్టేజి అదనము
**పి. శి. ఏ. అండ్ కో.,**
పేరిదేపి, (ప్రకాశంజిల్లా)
మద్రాసు ఆఫీసు: Dr. P. సుబ్బారాయుడు, 177, గోవిందప్పనాయక వీధి.
పెద్ద క్యాట్లాగు, వైద్య సలహా ఉచితము వివరాలు యివ్వబడును.


**కాలివేళ్ల మధ్య ఒరుపుడు పుళ్ళు?**

**మడమ పగుళ్ళు?**
**లిచెన్‌సా**
**వాడండి**

# కాళీగ్లాసు కాళిదాసు

పళ్ళసందున యిరుకుకున్న తమలపాకు తుంపుర్ని అగ్గిపుల్లతో బయటికి తీస్తూ, "సుబ్బరాజు! కొత్త పిట్ట యాడకనిపించదేం పంజరంలోగాని బంధించావా" అంటూ దీర్ఘం తీశాడు లింగయ్య. "ఈపాటికి ఒకసారి రుచికూడా చూసుంటాడు" అందుకున్నాడు నాటుకైపులో పరంధామయ్య. సుబ్బరాజు మిక్కిలి శాంతంగా 'అదేంకాదు- పదండి చూద్దాం' అంటూ లేచాడు. అందరూ సుబ్బరాజుని ఫాలో అయారు.

సుబ్బరాజు పంజరం తలుపు తీశాడు. వాకిలివైపే చూస్తూ బిక్కు బిక్కుమంటూ ఒక్కతే పక్కమీద కూర్చున్న పిట్ట లేచి నిల్చుంది. సుబ్బరాజు; లింగయ్య, పరంధామయ్య పిట్టని చుట్టుముట్టారు- లొట్టలేస్తున్నారు. కాళిదాసు మాత్రం కొంచెం దూరంలో సోఫాలో కూర్చుని పదహారేళ్ళైన నిండని పిట్ట కళ్ళలో తొణికిసలాడే బెదురుని అదిరిపడుతున్న వక్షస్థలాన్ని చూస్తున్నాడు. ఉల్లిపొరలాంటి పైటచాటులో అప్పుడప్పుడే విచ్చుకున్న యవ్వనం కనుపిస్తోంది- కాని తనకెందుకో ఈరోజు కష్టించడంలేదు.

మీద మీదికి ఒక్కసారిగా వస్తున్న ముగ్గుర్ని చూసి భయంలో పిట్ట వెనక్కి పోతూంది పిట్ట ఎంత వెనక్కిపోతుందో అంత ముందుకు దూసుకు పోతున్నారు. ఆఖరిగా సుబ్బరాజు, లింగయ్య, పరంధామయ్య పరిగెత్తి పిట్టను పక్కమీదకి నెట్టారు ఒకరి తరువాత ఒకరు పిట్టను ఒళ్ళోకి తీసుకుంటున్నారు— పెట పెటలాడుతున్న యవ్వనాన్ని తడిమి, తడిమి చూస్తున్నారు సుబ్బరాజు పిట్టని చుట్టుకున్న సిగ్గుల పైటలాగి అవతలకు విసిరేడు. అనుకోకుండా అది కాళిదాసు చేతుల్లో వచ్చిపడింది దాంతో కాళిదాసులో చైతన్యం కలిగింది.

"తీసుకోండి...." అరిచాడు కాళిదాసు సుబ్బరా. పిట్టని గుప్పిట్లోకి తీసుకోబోతున్న లింగయ్య వరాల్లో బహుశా తన మొట్టమొదటిసారిగా కొంగిపోయింది. క్షణం పాటు గుండెల్ని పిండివేసే నిశ్శబ్దం గదిలో ఆవరించింది. అంగరూ కాళిదాసు వైపు తిరిగారు "సారి, బ్రదర్. నీవిషయమే మరిచిపోయాం" అంటూ ముగ్గురు ఒక్కరై పక్కకి తప్పుకున్నారు ముందుకు బులెట్‌లా దూసుకు వస్తున్న కాళిదాసుకి దారియిస్తూ. నిప్పుల కొండలా ముందుకొస్తున్న కాళిదాసు క్షణం క్రితం అరిచిన అరుపుకే బిక్కచచ్చిపోయుంది పిట్ట. అప్పుడే గుండెల్లో దడ ప్రారంభమైంది. కాళిదాసు సమీపిస్తున్న కొద్దీ పిట్ట గుండెల్లో దడ తారాస్థాయినందుకుంది. ఏమి తోచని స్థితిలో బిగ్గరగా అరవాలనిపించింది పిట్టకి కాని గొంతు పెకల్లేదు- ధ్వని పుట్టటం లేదు. భయంతో ఎగిరిపడుతున్న పిట్ట వక్షస్థలం వైపే రెప్పలార్పకుండా చూస్తున్న ముగ్గురు గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు ఫీలయారు.

పిట్టను సమీపించిన కాళిదాసు ఒక్కసారిగా నఖశిఖ పర్యంతం చూశాడు. నుదుటికి పట్టిన చెమట పాదాలను తాకుతోంది— గుండెల్లో పుట్టిన దడ శరీరాన్నే వణికిస్తోంది. ఒక్కక్షణం ఆ నిశ్శబ్దం అలాగే వుంటే పిట్ట. గుండె ఆగిపోయి వుండేది. కాని కాళిదాసు గొంతు పెకల్చుకొని ధ్వని పుట్టింది. కాళిదాసు మెరుపులా చేతుల్లో నలిగిపోతున్న పైట ఆమె మీదికి విసిరి 'వెళ్ళిపో' అంటూ తల దించుకున్నాడు. గుండెల్లో దడ మూలంగా అదరిపడుతున్న వక్షస్థలాన్ని నిండుగా కప్పుకుని రెక్కలొచ్చిన పిట్ట గాలిలోకి దూసుకుపోయింది.

వెళిపోతున్న పిట్టని ఆపాలనే ఆలోచన గాని, ఆపే ధైర్యంగాని వారిలో ఎవరికి కలుగలేదు వాళ్ళ మనసు కాళిదాసులో కలిగిన మార్పుకి కారణాన్ని వెతుకుతోంది. అందుకే అచేతనంగా పిట్ట వెళ్ళినవైపే చూస్తూ వుండిపోయారు.

కాళిదాసు మాత్రం అంతరాత్మ ముందు వంచిన తల ఎత్తలేకపోయాడు. అంతరాత్మ తనని నిలదీసింది - తనలోని చెడు వాంఛల్ని నరికివేసింది. పొద్దున తన కూతురు సిగ్గు దాచుటానికి పమిటనిచ్చాడు. యిప్పుడు అదే సిగ్గు దోచటానికి సిద్ధపడ్డాడు. ఎందరిని, ఎన్నివిధాల మోసగించినా ఏదో ఒకనాడు అంతరాత్మముందు తలవొగ్గక తప్పదు.

ఇది కాళిదాసు జీవితంలో మొట్టమొదటిసారిగా తెలుసుకున్న సత్యం. కాళిదాసు గుండెల్లో కరుడు కట్టుకుపోయిన కల్మషం ఈ రోజు ఆవిరైపోగా స్వచ్ఛమైన కాళీగ్లాసుగా మిగిలిపోయాడు.